## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం: 150

# పరిశుద్ధాత్మ యొక్క ఋజువు

## (Evidence of the Holy Ghost)

యోహాను 14:26, "ఆధరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశు ద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును".

ఈకాలము యొక్క వర్తమానికుడు ఈక్రింది విధముగా చెప్పాడు:

ఈరోజు నేను నామంచి స్నేహితునితో మట్లాడుచుంటిని, అతడు ఒకసారి నాతో ఇట్లున్నాడు, ఒక వ్యక్తి పరిశుద్ధాత్మను పొందియున్నాడనుటకు ప్రారంభ సూచన భాషలతో మట్లాడుటయేనా? (అది ఎన్నో సంవత్సరముల క్రిందటి విషయము) నేనన్నాను, "కాదు, అలా దానిని చూడలేవు".

అతడన్నాడు, "నేను కూడా అలా చూడను", అన్నాడు, "అలా భోదించబడినప్పటికీ" అతడన్నాడు, "మీరు ఏమంటారు, అది ఒక ఋజువంటారా ?

నేనన్నాను, "అతి పరిపూర్ణమైన ఋజువు, నేను అనుకొనేది ప్రేమయైయున్నది", అప్పుడు నేను అనుకొన్నాను, "అది చాలామంచిగా ధ్వనించుచున్నది". కాబట్టి నేను దానిని పట్టుకొనియున్నాను. ఒక మనిషి ప్రేమను కలిగియున్నట్లైతే చాలు. కాని ఒక దినమున దర్శనములో ప్రభువు నన్ను తిన్నగా చేసియున్నాడు, మరియు ఆయన అన్నాడు, అది ప్రేమకాదు, లేకభాషలతో మాట్లాడుట కాదు కాని, పరిశుద్ధాత్మ యొక్క ఋజువు ఒక వ్యక్తి వాక్యమును చేర్చుకొనుటయే (1 థెస్స 1:4-6).

మరియు అది లేఖనానుసారమైనదని ఆయన నాతో చెప్పియుండెను. ఆయన అన్నాడు. "కారణము యోహాను 14లో యేసు చెప్పాడు", అయితే ఆయన అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినపుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును, ఆయన తనంతట తాను ఏమియు భోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును". (యోహాను 16:13), కాబట్టి అది నిజమైన పరిశుద్ధాత్మ యొక్క గురుతైయున్నది. ఆయన ఎన్నడూ ఇంకనూ నాకు ఏ పొరపాటు చెప్పలేదు. అది అదే, పరిశుద్ధాత్మయొక్క ఋజు వేదనగా ఒకడు వాక్యమును నమ్మి, మరియు వాక్యమును స్వీకరించుటయే (అ॥కా॥ 2:31, 1 థెస్స. 1:4-7) ఏలయనగా పరిశుద్ధాత్మ మీ మీదకి వచ్చినప్పుడు, "మీరు భాషలతో మాట్లాడుదురని" యేసు ఎన్నడూ

చెప్పలేదు. పరిశుద్ధాత్మ వచ్చినపుడు మీరు అలాంటి కార్యాలు చేస్తారని యేసు ఎన్నడూ చెప్పలేదు. కాని ఆయన అన్నాడు, "ఆయన తనంతట తాను ఏమియు భోధింపక, వేటిని వినునో వాటిని భోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును", కాబట్టి యేసు తనకై తాను స్వయముగా చెప్పిన ప్రకారము, అదే నిజమైన పరిశుద్ధాత్మ యొక్క ఋజువైయున్నది.

బ్రదర్ బ్రెనో వ్యంగార్నీ ఒకరు ప్రశ్నించారు: నేను యేసు నామములో బాప్తిస్మము పొందియున్నాను. తరువాత మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుతారని వాక్యము చెప్పియున్నది. అది పరిశుద్ధాత్మ బాప్తిస్మము అని దాని భావమా, లేక నేను ఒక వరమును పొందుతానా? లేక పరిశుద్ధాత్మ బాప్తిస్మము అను ఒక ఖచ్చితమైన అనుభవమును పొందుటయా? నేను ఆత్మతో నింప బడవలెనని ఆత్రుతతో యున్నాను.

ఇప్పుడు అది ఒక మంచి ప్రశ్న, ఇప్పుడు, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము అనగా ఒక వ్యక్తి తప్పక ఖచ్చితముగా పొందవలసిన ఒక అనుభవమై యున్నది. ఇప్పుడు క వ్యక్తి భాషలతో మాట్లాడుట అను ప్రారంభ ఋజువు నమ్ముట కాదు (నేను దానిని అంగీకరించను) ఇప్పుడు దేవుని సహాయముతో, అది తప్పు అని నేను ఋజువు చేయగలనని నమ్ముతాను, కారణము భాషలతో మాట్లాడుట పరిశుద్ధాత్మ యొక్క ఒక వరమైయున్నది. మీలో ఎంతమందికి అది తెలుసు? దైవిక స్వస్థత పరిశుద్ధాత్మ యొక్క ఒక వరమైయున్నది. ఇప్పుడు సుత్తెతో సాగగొట్టు వారు దానిని చేయుచున్నారు.

ఇప్పుడు అది పరిశుద్ధాత్మ యొక్క ఋజువు కాదు, చూశారా? నీవు దానిమీద అనుకొని యుండలేవు. నీవు ఆత్మయొక్క ఫలము మీద అనుకొని యుండలేవు. కారణము ఆత్మయొక్క యెదటి ఫలము ప్రేమ. నేను ఎరిగియున్న వారందరికంటే క్రైస్తవ సైన్సు ఎక్కువ ప్రేమను వాడుచున్నది. చివరకు వారు యేసుక్రీస్తును దేవుడు కాదని త్రోసివేయుచున్నారు. నేను ఎరిగియున్నంత వరకు పరిశుద్ధాత్మ యొక్క ఒకే ఒక ఋజువున్నది. అది ఏమనగా ఆ ఘడియను వాగ్దానము చేయబడిన వాక్యమునందు నిజముగా విశ్వాసముంచుటయే.

కాబట్టి చూశారా, ఆ యాజకులు మృదువైనవారు, సాత్వికము గలవారు, గ్రహింపు కలిగిన మనుషులు, ఆత్మయొక్క ఫలముల విషయమునకు వచ్చినప్పుడు వారు యేసు ఎన్నడైనా చూపిన ఫలముల కంటే వారు ఎక్కువ ఫలములను చూపిరి. కాని వారు ఆ ఘడియకు వాగ్దానము చేయబడిన వాక్యము ఆయనేయై యున్నాడని చూచుటలో తప్పిపోయిరి. దానిని వారు ఒకే ఒక విధానములో కనిపెట్టిరి, వారు వారి హృదయాలలో ఏమి కలిగియున్నారో దానిని యేసు చెప్పినప్పుడు, ఆరీతిగా ఆయన వాక్యమును చూపినపుడు.... వాక్య ప్రకారము ఆయన ప్రవక్తయై యున్నాడు. ప్రతిమాట, మాట వెంబడి మాట, ఆయన ఏమి చెప్పియున్నాడో. అది జరిగినది.

వారు ఆయనను గుర్తించుచుండిరి, "ఓ, మోషే, మేము మోషేను కలిగియున్నాము".

ఆయన అన్నాడు, "మీరు మోషేను ఎరిగి యున్నట్లైతే, నన్ను కూడా ఎరిగియుందురు, "ఏలయనగా అతడు నాగూర్చి వ్రాసియున్నాడు. నీ దేవుడైన యెహోవా నీమధ్యను నావంటి ప్రవక్తను పుట్టించును". (ద్వితీ 18:15).

ఇప్పుడు యోహాను 14లో చెప్పిన మాట చూడండి, "ఆయన అనగా పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు ఆయన ఈ సంగతులను మీకు జ్ఞాపకము చేయును, నీవు ఏ దినమున జీవించుచున్నావో నీకు చూపును. తరువాత మరొక విషయము ద్వారా మీరు ఆయనను తెలుసుకొంటారు, రాబోవు సంగతులను ఆయన మీకు చూపించును". "ఆయన వచ్చినప్పుడు", తిన్నగా ప్రవచనాత్మకమైన వాటిని తిరిగి తీసుకొని వెళ్ళును". చూశారా?

నేను ఆ చక్రమును గూర్చి, ఆ చక్రములోని మధ్య భాగమును గూర్చి మాట్లాడినట్లుగా, లేక ఆ మనస్సు లోపల ఉన్న ఆ చిన్న ఆత్మ, ఆ బయట వున్న మనస్సు, ఆత్మకు మరియు శరీరమునకు మధ్యవున్న మనస్సు ఎలా సంపూర్ణముగా అభిషేకించడవచ్చునో గదా. మీ అందరికీ అది అర్ధమైనదా?

ఇప్పుడు దానిని వెంబడించుటకు, వర్తమానము యొక్క వరుసతో అది "ఈ లోకము యొక్క దేవుడై ఉన్నాడు". వారు "అంత్య దినములలోని అభిషిక్తులు". అ బయటనున్న, మధ్యచక్రము... మొదటి చక్రము, మానవుని ఇంద్రియములు, రెండవ చక్రము, మనస్సు యొక్క ఇంద్రియములు, చిత్తము, స్వచిత్తము, ఇంకా అలాంటివి, కాని ఇంకా లోపల ఆత్మవున్నది. ఆ ఆత్మ ముందుగా నిర్ణయించబడినది. కాబట్టి వారు బయట ఉన్న శరీరము, మనస్సు యొక్క స్వాధీనమునకు వచ్చునట్లు ఈ మనస్సును వారు అభిషేకించవచ్చును. "కాని పాపము చేయు ఆత్మ తప్పక చనిపోవును". అవిశ్వాసముతో వాక్యమును త్రోసివేయు ఆత్మ, ఎల్లప్పుడు శాశ్వతముగా వేరగును, వాక్యము ఆత్మలో భాగమైయున్నది.

నిత్యమైన మరణమును నేను నమ్ముచును, అలాగునే నిత్యమైన పరలోకమును కూడా నేను నమ్ముదును, కాని నిత్యమైన నరకమును నేను నమ్మను. నిత్యమైన నరకము అనునది ఏదియు లేదు. కాని ప్రజలకు నిత్యమైన మరణము ఉన్నది.

ఈ దినమున లోకములో భక్తిగా కనబడుచున్న అనేకమంది ఎల్లప్పుడు చనిపోయిన వారైయున్నారు. పొట్టి జుట్టుతో (కత్తిరించుకొన్న) ముఖమునకు రంగులు పూసికొని సుఖభోగములయందు జీవించుచున్న స్త్రీ బ్రతికియుండియూ చచ్చినదైయున్నది. బైబిలు ఆ రీతిగా చెప్పియున్నది. చూశారా? చూడండి, ఆమె భక్తిపరురాలుగా ఉండవచ్చు, కాని ఎన్నడూ ఆమె రక్షించబడి యుండలేదు. ఆమె బయట ఉద్రేకమును కలిగియున్నది. ఆమె గాయక బృందములో పాడవచ్చును. ఆమె ఆత్మలో నాట్యమాడి యుండవచ్చును. ఆమె భాషలతో మాట్లాడుచూ ఆత్మయొక్క ప్రత్యక్షతలు కలిగియుండవచ్చును. కాని లోపలయున్న ఆత్మ దేవుని కుమార్తెగా లేనట్లైతే, ఆమె ఏమిచేసినప్పటికి ఆమె పని

అయిపోయినది.

గమనించండి, ఆ వాక్యము వాక్యమును ఎలా తృణీకరించగలదు. అప్పుడు అది ఆశయమైయున్నది. అది దేనియొక్క ఆశయమైయున్నది? మొదటి స్థానములో దానిని ఆశించునట్లుగా ఏది నిన్ను చేసినది? కారణము నీ ఆత్మలోపల ముందుగా నిర్ణయించబడిన ఒక విత్తనము ఉన్నది. అది అక్కడ ఉంచబడినది, అది ఎల్లప్పుడు నిత్య జీవమైయున్నది. అది ఎల్లప్పుడు నిత్య జీవమైయున్నది. అది ఎల్లప్పుడు అక్కడయుండి యున్నది. తండ్రీ నాకు అనుగ్రహించిన వారందరును నా యొద్దకు వస్తారు. (యోహాను 6:37), వారిలో ఏ ఒక్కడును తప్పిపోదు.

"నా గొఱ్ఱెలు నా స్వరము వినను, ఒక అన్యుని స్వరమును అని వెంబడింపవు". ఏలయగనా ఆ లోపల జీవము ఉంచబడియున్నది, మరియు జీవము జీవముతో ముడివేయబడుతుంది. పాపము పాపముతో ముడి వేయబడుతుంది. పాపము ఎంత వేషధారణతో కూడినదంటే, చివరకు అది రక్షించబడక పోయినా అది రక్షించబడినట్లు తలస్తుంది. అది వేషధారణ యొక్క లోతులలోనే ఉన్నది..

మంచిది, ఏది చేదుకొనుచున్నది. లోపట అంతరంగములో ఉన్నదేదో చేదు కొనుచున్నది. ఆత్మ నీ వనరులను బయటనుండి, నీమనస్సు గుండా ఆత్మలోనికి చేదుకొనుచున్నది. ఇప్పుడు నీ ఆత్మ లోకమును ప్రేమించినట్లైతే అది చనిపోయినది. అది బయటకు ఎంత అభిషేకించబడినప్పటకీ, అది బయటకు ఎంత నీతిగా కనబడినప్పటికీ నేను లెక్క చెయ్యను. అది లోపల చచ్చియున్నది. "ఏలయనగా ఒకడు లోకమును గాని లోకములో ఉన్నవాటిని ప్రేమించినట్లైతే, తండ్రి ప్రేమ వానిలో యుండదు". అతడు ఎంత భక్తిగా యున్నప్పటికి. (యోహాను 2:15-17). నిజమైన వడపోత సాధనము (ఫిల్టర్) ఆసంగతులను బయటకు వడకట్టి, నిజమైన యదార్థమైన ఆత్మలోనికి, వాక్యమును దేవుని యొక్క యధార్థతను లోనికి తెస్తుంది.

ఇప్పుడు, పరిశుద్ధాత్మ యొక్క ఋజువును నీవు కోరినట్లైతే అది అక్కడే యున్నది. నీ యొక్క ఆత్మ ప్రతి విషయంలో దేవుని యొక్క వాక్యముతో వరుసకట్టినపుడు, నీవు నీ జీవమును దేవుని వడపోత సాధనము (ఫిల్టర్) గుండా చేదుకొనుచున్నావని అది చూపిస్తుంది.

మరియు అప్పుడు నీలోపల ముందుగా నిర్ణయించబడిన విత్తనము వున్నదని, అది నిన్ను దేవుని కొరకు ఆకలిగొనునట్లు చేయుచున్నదని అది తెలుపుచున్నది. తండ్రి నాకు అనుగ్రహించిన వారందరూ, విమోచించుటకు నాకు ఇచ్చియున్నాడు. వారు కల్వరిలో నాతోపాటు చనిపోయియున్నారు. వారు పునరుత్తానములో నాతోపాటు లేపబడియున్నారు. ఆయన నాకు అనుగ్రహించిన వారందరూ నాయొద్దకు వత్తురు. వారు ఆయన శరీరములో ఉంచబడతారు (ఒక కాలుగానో, చెయ్యిగానో, నోరుగానో,

అది ఏమైయున్నప్పటికీ) వారు అక్కడ ఉంచబడతారు. వారు వారియొక్క ఋతువులో నా యొద్దకు వస్తారు".

కాని ఆ ముందుగా విత్తనము అక్కడ లేనట్లైతే, అది దానిగుండా చేరుకొనదు. కారణము అది దాని కోర్కె నుండి చేరుకొంటుంది.

దేవుని వాక్యము గుండా నీవు చేరుకొనునది దేవుని ఆత్మ మాత్రమే, అదే బ్రతికింపజేయుశక్తి, నీలోని వాక్యమును అది జీవింపచేసి, నీవు జీవించుచున్న యుగములో నీవు యేసుక్రీస్తును ప్రత్యక్షపర్చునట్లు, అది నీలో జీవిస్తుంది. హల్లెలూయ, సోదరుడా, అది సత్యము కానియెడల, మరి సత్యమునగా ఏమిటో నాకు తెలియదు. అది సత్యము కానియెడల, నేను నా మతి పోగొట్టుకున్నవాడను.

అది నీ హృదయములో యున్న వాక్యమే, అక్కడ ముందుగా నిర్ణయించబడినది, అదే చేరుకొనుచున్నది. అది లోకమును బయటకు ఉమ్మి వేయును, లోకము దానికి ఇష్టము లేదు. కాని అది వాక్యములోనికి వెళ్ళినప్పుడు, అది చేరుకొనుట ప్రారంభిస్తుంది. అది వాక్యముగుండా చేరుకొనుచున్నప్పుడు అది వాక్యమును బ్రతికింపచేయు పరిశు ద్ధాత్మ తప్ప మరి ఏదియు కాదు.

కాబట్టి ఒక బాగుగా తర్ఫీదు పొందిన వేదాంత పండితుడైనందున అతడు దానితో చేయునది ఏమియులేదు. ఒక సాధువుగా మృధువుగా ఉండుటను బట్టి అతడు దానితో చేయునది ఏమియూ లేదు. ఆయనను ఏది వేరైన వ్యక్తిగా చేసినది? ఆయన, యేసు, శరీర ధారియైన వాక్యమై యున్నాడు (యోహాను 1:3-14), మోషే కాలములోని వాక్యము కాదు, మోషే ఆదినము యొక్క వాక్యమై యున్నాడు. ఏలీయా దినమునకు వాక్యము కాదు, మోషే ఆ దినము యొక్క వాక్యమై యున్నాడు. కాని ఆయన వర్తమాన కాలము యొక్క వాక్యమైయున్నాడు. కాని వారు గతించిన కాలములో జీవించుచుండిరి.

ఇప్పుడు మరలా అదే కార్యము పునరావృత్తమగుచున్నది. అదే పరిశుద్ధాత్మ యొక్క ఋజువైయున్నది, దేవుడు నీకు దానిని బయలు పరిచినప్పుడు, నీవు దానిని చూస్తావు. అది "యెహోవా ఈలాగు శెలవిచ్చుచున్నాడు." మరియు దానిని అంగీకరిస్తావు. నీవు ఏమైయున్నావని కాదు, నీవు ఏమై ఉండబోవునది కాదు, దాని గూర్చి ఏమియు లేదు. అది దేవుడు ఇప్పుడు నీకొరకు చేసినదైయున్నది. అదే ఋజువు.

యేసు అన్నాడు. యోహాను 14లో ఆయన మనకు ఋజువును ఇచ్చియున్నాడు. ఆయన అన్నాడు, "నేను మీకు చెప్పవలసిన అనేక సంగతులు వున్నాయి, వాటిని చేయుటకు ఇప్పుడు నాకు సమయము లేదు, కాని పరిశుద్ధాత్మ వచ్చినపుడు, నేను మీకు చెప్పిన సంగతులను ఆయన మీకు జ్ఞాపకము చేయును. మరియు రాబోవు సంగతులను తెలియజేయును", మీరు దానిని చూచుట లేదా? అదే ఋజువు. అది ముందుగా చెప్పబడినదై, వ్రాయబడిన వాక్యము యొక్క దైవిక తర్జుమాను కలిగియుండెను. ఇప్పుడు,

అది ప్రవక్త యొక్క ఋజువు కాదా?

బైబిలులో దీర్ఘ ధర్మి అనగా, అతడు జరుగబోవు దానిని ముందుగా చెప్పును, అది పరిపూర్ణముగా, ఖచ్చితముగా అలాగే జరుగుతుంది, ఎవరో ఆయన మీద చేతులుంచుట కాదు, అది ఒక వరమైయున్నది. ప్రవక్త అనగా అతడు ముందుగానే నిర్ణయించబడినవాడు, అతడు ప్రవక్తగా అనగా అతడు ముందుగానే నిర్ణయించబడినవాడు, అతడు ప్రవక్తగా యుండుటకు పుట్టియున్నాడు. చూశారా? అతని జీవితమంతయూ ఒక ప్రవక్తయైయున్నాడు. అది ఒక కార్యలయము, అక్కడే ప్రజలున్నారు.

దీనిమీద ఎన్నో ప్రశ్నలున్నవి: "మంచిది, వధువు... ఇది? సంఘము...." వారేమై యున్నారో నీవు దానిని విడదీయలేవు. వధువు చేత ఎన్నుకోబడినది. కాని సంఘము దానిగుండా వెళుతుంది... వారి గూర్చే అది చెప్పబడినది. "ఇచ్ఛయించువానిని రానిమ్ము". కాని వధువు దేవునిచే ఎన్నుకొనబడినదైయున్నది (ప్రకటన 22:17).

1కొరింధీ 13:10 దీనిని చెప్పుచున్నది. "పూర్ణమైనది వచ్చినపుడు పూర్ణము కానిది నిరర్ధకమగును". కాబట్టి ఈ చిన్న చిన్న విషయములైన, చిన్న బిడ్డవలె పైకి క్రిందికి ఎగరటము, మరియు భాషలతో మట్లాడుటకు ప్రయత్నించుట, మరియు ఈ ఇతర సంగతులన్నియు పరిపూర్ణమైనది వచ్చినపుడు... దేవుని సహాయము ద్వారా, తప్పక ఈ దినమున మనము వాక్యము యొక్క పరిపూర్ణమైన తర్జుమాను దైవిక ఋజువుద్వారా కలిగియున్నాము. అప్పుడు ఆ పరిపూర్ణము కానిది వెళ్ళిపోయినది. ''నేను పిల్లవాడనైయున్నప్పుడు పిల్లవానివలె మాటలాడితిని, పిల్లవానివలె తలంచితిని, పిల్లవానివలె యోచించితిని, ఇప్పుడు పెద్దవాడనై పిల్లవాని చేష్టలు మానివేసితిని", ఆమెన్.

ఇక్కడ కూడా మత్తయి 7:21-23 కు జవాబున్నది. "ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాదును పరలోక రాజ్యములో ప్రవేశింపడు కాని పరలోకముందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆదినమందు అనేకులు నన్ను చూసి ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచించలేదా? నీనామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములను చేయలేరా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను, అక్రమము చేయువారలారా, నాయొద్దనుండి పొందనివారితో చెప్పుదును"? వారు గొప్ప కార్యములను చేయలేదని యేసు ఎన్నడూ కాదనలేదు. అట్టి గొప్ప కార్యములు మనుషుల ద్వారానే పరిశుద్ధాత్మ చేయగలదు. కాని ఆయన వారిని ఎన్నడూ. ఎరుగనని చెప్పుచున్నారు. వారు వెనుకకు జారిపోయిన వారు కాదు. వీరు దుష్టులు, మార్పు చెందనివారు, దుర్బీజులైయున్నారు. వీరు సాతాను యొక్క విత్తనమైయున్నారు.

అది సరిగ్గా అక్కడేయున్నది. ఒకడు ఆత్మతో నింపబడినట్లుగా, ఆత్మతో తిరిగి జన్మించినట్లుగా, అతను కనుపరిచే ఆత్మఫలమును బట్టి, అది ఋజువని నీవు దానిని చెప్పలేవు. లేదండి. పరిశుద్ధాత్మ ద్వారా గొప్ప కార్యములను చేయుట నేను ఒప్పుకొంటాను.

కాని ఒక వ్యక్తి పరిశుద్ధాత్మ ద్వారా గొప్ప కార్యములను చేయుట నేను ఒప్పుకుంటాను. కాని ఒక వ్యక్తి పరిశుద్ధాత్మతో నింపబడినట్లుగా, నిజమైన కనపరచు ఋజువు అది కానే కాదు, అతడు సమృద్ధియైన ఆత్మయొక్క ప్రత్యక్షతలు కలిగియున్నప్పటికి అది ఋజువు కాదు.

పద్మాసు ధర్మనము నుండి ఇంకా 200 సం.కు ముందే పెర్గమము యుగములో వారు వాక్యము నుండి ఖరోరముగా ప్రక్కకు తొలగిపోనున్నారని యేసు ఎరిగి యుండెను. అలా వాక్యము నుండి ప్రక్కకు వెళ్ళిపోవుట ద్వారా వారు చీకటి యుగములలోనికి వెళ్ళిపోతారని ఆయనకు తెలుసు. ఆదిలో మొదటగా మానవుడు వాక్యము విడిచి ప్రక్కకు వెళ్ళిపోవుట ద్వారానే దేవునిని విడిచిపెట్టి యున్నాడని ఆయన ఎరిగియుండెను. నీవు వాక్యమును విడిచి పెట్టినట్లైతే, నీవు దేవునిని విడిచి పెట్టియున్నావు. ఆరీతిగా ఆయన పెర్గమములోని సంఘమునకు, నిజముగా అన్ని యుగములలోని సంఘములన్నిటికి ఆయన తన్నుతాను. వ్యక్తపర్చుకొనుచున్నాడు. "నేను వాక్యమునైయున్నాను. మీ మధ్య మీరు దైవత్వమును కోరినట్లైతే, అప్పుడు వాక్యమునకు స్వాగతము పలకండి మరియు వాక్యమును చేర్చుకొనండి. నీకు మరియు దేవునికి మధ్య దేనినీ ఎవ్వరినీ అనుమతించవద్దు. దీనిని నేను మీకు (వాక్యమును) నా ప్రత్యక్షతగా ఇచ్చుచున్నాను. నేను వాక్యమైయున్నాను. దానిని గుర్తుంచుకోండి!".

ఈదినమున పరిశుద్ధాత్మను పొందియుండుటకు ఋజువు మన ప్రభువు కాలములోయున్న మాదిరిగానే యున్నది. అది నీవు జీవించుచున్న దినమునకు ఇవ్వబడిన వాక్య సత్యమును అంగీకరించుటయే. ఆయన వాక్యమును నిర్వర్తించునట్లుగా, యేసు గొప్ప కార్యములను చేయుటను గూర్చి ఎన్నడూ నొక్కి చెప్పలేద. ఆయనకు తెలుసు, ప్రజలు వాక్యమును కలిగియున్నట్లైతే వారిని కార్యములు వెంబడించును. అది బైబిలు.

ఆఘడియలోని వాక్యము న్యాయమని నిరూపించుటయే ఋజువైయున్నది. వారు బైబిలును కలిగియుండిరి, యెహోవా ఏమి జరుగునని చెప్పాడో ఆయన ఖచ్చితముగా అదేయైయున్నాడు. దానికి ఏ తర్జుమా అవసరము లేదు. అది అక్కడ తర్జుమా చేయబడినది. అక్కడ మీ యాజకుడు ఉన్నాడు. వారు కలిగియున్న వారందరూ అక్కడయున్నారు. మరియు ప్రతిదీ సమస్తమూ ఎంతో క్రమముగా జరిగియున్నది. కానీ, ఇంకనూ వారు వాక్యమును చూచుటలో తప్పిపోయిరి. మరియి ఆయన ఆయుగమునకు వాక్యమును జీవింపచేసెను. అది ఆయుగమునకు ఋజువైయున్నది.

లూథరు తన యుగము యొక్క ఋజువును కలిగియుండెను. వెస్లీ తన యుగము. యొక్క ఋజువును కలిగియుండెను. ఈ యుగములో పెంతికొస్తు తన ఋజువును

కలిగియుండెను. కాని మనము మరొక యుగములో యున్నాము. ఆకార్యములన్నీ మంచివే. అది బాలునికి ఒక వ్రేలు వచ్చినట్లుగా, ఒక కన్ను, ఒక ముక్కు వచ్చినట్లుగాయున్నది, తరువాత అతడు ఒక మనిషిగా మారవలసియున్నది. అతడు పరిపక్వమైన పిల్లవాడుగా మారవలెను. అప్పుడు అతడు పుట్టును. ఒక ఆత్మను, ఒక శరీరమును, ఒక మనస్సును కలిగియుందును, చుట్టూ తిరుగును.

ఇప్పుడు, యేసు దీనినంతా ప్రకటించియున్నాడు. కాని కొద్దిమంది, జీవమునకు నిర్ణయించబడినవారు మాత్రమే ఆయనను చూసిరి. అవి పెద్ద సమూహములు కావు. ఆయన గుంపులు కయిప గుంపులు వలె ఏమాత్రము లేవు. ఎందుకని, కయిప దేశమునంతా పిలిచి సమకూర్చగలడు. యేసు కొద్దిమందినే కలిపి పిలిచాడు. ఎక్కువ మందికి ఆయన తెలియదు. ఆయన భూమి మీదికి వచ్చినప్పుడు, ఆయన భూమి గుండా సంచరించాడు. కనీసము ఆయన అక్కడ ఉన్నాడని వేలకు వేలసార్లు ఎన్నడూ వారికి తెలియదు.

ఎల్లప్పుడు దేవుని యొక్క ఏర్పాటులో ఒక ఓడ అక్కడ యున్నది. నోవహు కాలములో ప్రజలను రక్షించుటకు ఒక ఓడ యున్నది. ధర్మశాస్త్ర కాలములో ఒక మందసము అక్కడ యున్నది, ధర్మ శాస్త్రకాలములో సాక్ష్యపు మందసము. వారు మందసమును వెందించిరి. నోవహు కాలములో వలె అది మూడవ యుగమైయున్నది. లోతు కాలములో, మరియు ఇప్పుడు ఈ కాలములో ఒక మందసమున్నది. ఆ మందసము ఒక సంఘ శాఖ కాదు, అది నీవు చేయు మంచిపనులు కాదు, ఒకే ఆత్మ ద్వారా, రోమా 8:1 ప్రకారము, మనమంతా ఒకే శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము, ఆ ఒకే రాజ్య పాలనలోనికి, ఒకే ఆత్మ సంబంధమైన బాప్తిస్మము. చూశారా? ఆ విధానములో మాత్రమే నీవు జయించగలవు. చిందించబడిన గొర్రెపిల్ల రక్తము క్రిందే ఆ జయించిన వారందరూ అదంతయూ ఉన్నది. కారణము నీకై నీవు దేనిని జయించలేవు, నీకొరకు జయించువాడు ఆయనై యున్నాడు. నీవు విశ్రమించుచున్నావు.

“బ్రదర్ బ్రెన్హం, నేను అక్కడ యున్నానని, అప్పుడు నేను ఎలా దానిని తెలుసుకొంటాను?” నీవు ఏవిధమైన జీవితమును జీవించుచున్నావో గమనించుము. నీచుట్టూ చూడుము. అది దానంతట అదే నీ నుండి బయటకు జీవించుచున్నదేమో చూడుము, లేక నీవు దానిని చేయుటకు ఇబ్బది పడుచు లాగుకొనుచున్నావా, అప్పుడు దానిని నీవు చేయుచున్నానవు. కాని నీవు దానిని చేయుటకు ప్రయత్నము చేయవద్దు.

పరిశుద్ధాత్మ యొక్క ఋజువు ఏదనగా, నీవు వాక్యమును అంగీకరించుటయే, ఏదో క్రమమును అంగీకరించుట కాదు, కాని వాక్యము పట్ల టమైన అవగాహనను కలిగి యుండుటయే. వాక్యము తేటగా అర్థమైనదని నీవు ఎలా తెలుసుకొనగలవు?

దానికై అది సత్యమని ఋజువు చేయబడుట గమనించుము. “మంచిది”, నీవంటావు, ఇది చేయుట మరియు అది చేయుట నేను చూస్తాను...” ఓ, నిజము, గురుగులు కూడా ఆవిధముగా జీవిస్తాయి. కాని అది పూర్తి వాక్యమై యుండవలసియున్నది. వధువుగా యుండుటకు, నీవు ఆయనలో భాగము కావలసియున్నది. ఆయన వాక్యమైయున్నాడు. చూశారా? అది ఆయనలో ఏభాగమైయున్నది? ఈ దినము కొరకు ఆయన వాగ్దానము చేసిన వాక్యము, దానినే ఆయన తన వధువు అని పిలుచుచున్నాడు. నీవు దానిలో భాగమై యున్నావు. మీకు అది అర్ధమైనదా? ఇప్పుడు, దానిని పోగొట్టుకొనవద్దు. గమనించండి.

ముందుగా నిర్ణయించడిన వారు మాత్రమే దానిని చేయగలరు. వారు మాత్రమే చేయగలరు. నీవు మాత్రమే దానిని చేయగలవు. కారణము చూడండి, అది ముందు నిర్ణయమున ఋజువు చేయును. ఏలయనగా నీవు నిత్య జీవమును కలిగియున్నటైతే, నీవు ఎల్లవేళలో దేవునిలో ఒక భాగముగా ఉండవలసియున్నది. కారణము ఆయన మాత్రమే నిత్య జీవము గలవాడు. మీరు దానిని చూస్తున్నారా? ఓ, మై దానిగూర్చి ఆలోచించండి. ఇప్పుడు, ఆగొప్ప వెయ్యేండ్ల పాలన గుండా ఏమిజరుగుతుందో గమనించండి.

దానిని నీవు గుర్తించగలుగునట్లు నీ విమోచకుడు మాత్రమే చేశాడు. నీవు ఎల్లప్పుడు నిత్యజీవమైయున్నావు. ఆకారణమును బట్టియే నీవు జీవించుచున్న దినమును నీవు చూడగలిగావు. మనము జీవించుచునన ఈదినమును నీవు గుర్తించావు.

ఇప్పుడు మెదడస్టువారు అన్నారు. “నీవు చప్పట్లు కొట్టినపుడు నీవు దానిని పొందియున్నావు''. ఎందరో చప్పట్లు కొట్టారు కాని దానిని పొందలేదు. పెంతికొస్తువారన్నారు, “నీవు భాషలతో మాట్లాడినపుడు దానిని పొందియున్నావు”. అనేకులు భాషలతో మాట్లాడతారు. కాని దానిని పొందలేదు. ఆ పరిసయ్యులు కలిగియున్న అన్ని రకములైన రూపములను చూడండి, కాని వాక్యము ప్రత్యక్షపర్చబడినపుడు, వారు దానిని గుర్తించలేకపోయారు.

గవర్నమెంటు వారు ఒక పాకెట్మీద ముద్రవేసినపడు, రైల్ రోడ్డు కంపెనీవారు, ఆ తలుపుమీద ముద్రవేసినపుడు, అది దాని గమ్యస్థానమునకు వెళ్ళు వరకు ఆకారును చించుటకు వీలులేదు. దేవుడు ఒక మనిషిమీద తన ముద్రవేసినపుడు, ముద్ర అనగా పరిశు ద్ధాత్మయైయున్నది. ఒక మనిషిని దేవుడు ఆరీతిగా ముద్రించినపుడు, అతడు తన నిత్యమైన గమ్యమునకు వెళ్ళిపోయియున్నాడు. అతడు ఇక ఎన్నడూ, ఎప్పటికీ వెనుకకు తిరిగిపోలేదు, కారణము గుర్తుంచుకోండి, ఎఫెసీ 4:30 చెపుతుంది, “దేవుని పరిశుద్ధాత్మను దుఖ పరచకుడి, విమోచన దినము వరకు ఆయన యందు మీరు ముద్రింపబడియునన్నారు''. మీరు చూశారా? నీవు యుగ యుగముల వరకు ముద్రింపబడియున్నావు, పరిశుద్ధాత్మ ద్వారా నీవు దేవుని రాజ్యములోనికి నిత్యమైన వాడవుగా ముద్రించబడియున్నావు. ఇప్పుడు దానిని మీరు ఆలోచించండి. అప్పుడు

నీవు...

సైతాను నీకు రంధ్రము చేసి, నీమీద నేరము మోపుటకు సమస్తమును చెప్పను, నీవు అదికాదని చెప్పుటకు ప్రయత్నము చేయును, కాని నీవు వాడి మాట వినవద్దు, ఇప్పుడు నీవు మరణము లోనుండి జీవములోనికి దాటియున్నావు, ఇదివరకు నీవు ప్రేమించిన విషయములను, ఇప్పుడు నీవు ఎంతమాత్రము ప్రేమించలేవు. దేవుని ప్రతిమాటను నీవు నమ్మియున్నావని నీకు తెలుసు. మనమధ్యనే దేవుడు తిన్నగా పనిచేయుట నీవు చూశావు..

నీవు సంభవించబోవుదానికి భయానాను కలిగియున్నావు, ఎదురు చూస్తున్నావు, 2. కొరింథీ, 1:20-21, నీవు శక్తిసంపదను (Dynamics) పొందినపుడు, నీవు మర్త్యతలో నుండి అవర్త్యతలోనికి బ్రతికించబడతావు. (ఎఫెసీ 2:1-7) అది శరీరమంతయు వాక్య స్వాధీనములోనికి తెస్తుంది. అది నీవు వేరుగా ప్రవర్తించునట్లు చేస్తుంది. వేరుగా చూస్తావు, వేరుగా జీవిస్తువు, అది నిన్ను వేరైన వ్యక్తిగా చేస్తుంది.

ఇప్పుడు నీవు ఆ ఆత్మను కలిగియున్నావని చెప్పుకుంటూ, ఎలా నిన్ను నీవు ఆవాక్యము నుండి బయటకు త్రోసుకొని పోగలవు? నీవు దేనిచేతనో బ్రతికించబడియున్నావు. ఏలయనగా చావునకు లోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింపచేయును. (రోమా 8:11). అది నిశ్చయుగా చేస్తుంది.

ఇదివరకు నీవు చేయని కార్యములను నీవు చేయునట్లు అది చేస్తుంది. అప్పుడు వారు సంపూర్ణమైన బ్రతికింపచేయు శక్తితో నింపబడియుంటారు. చూశారా? నీ శరీరము ఇక ఎంతమాత్రము పాపములకు లోనుకాదు.

ఇప్పుడు గమనించండి, అది ఒక చిన్న విత్తనము భూమిలో యుండబడినట్లుగాయున్నది. ఇప్పుడు నిజానికి నీవు పునరుత్తానము చెందావు. నీవు నీలోనికి పరిశుద్ధాత్మను పొందినపుడు, నీవు పునరుత్తానము చెందావు. నీవు అప్పుడే పునరుత్తానము చెంది యున్నావు. (రోమా 6:1-2) నీ శరీరము నిజానికి పునరుత్తానము చెందినది. గమనించండి. ఇప్పుడు ఆత్మద్వారా నడిపించబడుతూ, పునరుత్తానము యొక్క సంపూర్ణతలోనికి ఎదుగుచూ నీవు మార్గములో యున్నావు (రోమా 8:14-23).

ఇప్పుడు చూడండి, నీలో దేవుని ఆత్మ జీవించుచున్నదని, నీ ద్వారా నీవు తలంచి చేయునదంతయు సరైనదేనని నీవు ఎలా చెప్పగలవు? నీవు దానిని పొంది యున్నావా లేదా దానియొక్క ఋజువు ఇక్కడయున్నది. క్రీస్తులో ఉన్న ఆత్మ మీలో యున్నటైతే, అది వాక్యమునకు కూడా మిమ్ము బ్రతికిస్తుంది. ఏలయనగా ఆయన వాక్యమైయున్నాడు. కాని అది దానికి భిన్నముగా ఉన్నట్లైతే, దేవుని వాక్యము నుండి మిమ్ములను దూరముగా తీసుకువెళ్ళినట్లైతే, అప్పుడు అది క్రీస్తు ఆత్మకాదు. అది నిన్ను వాక్యములోనికి నడుపు వరకు, నీవు ఏమి చేసినప్పటికీ లెక్కకాదు. " నా గొర్రెలు నా స్వరము వినును, అవి

ప్రతిమాట ద్వారా జీవించును".. ప్రతిమాట.

క్రీస్తులో యున్న జీవము అప్పుడు పరిశుద్ధాత్మయై యున్నది. మూడవ వ్యక్తికాదు, కాని పరిశుద్ధాత్మ రూపములో యున్న అదే వ్యక్తి, ఒక గురుతుగా నీ మీదికి వచ్చుచున్నాడు. నీ జీవితమునకు వెల చెల్లించబడియున్నది. నీవు అంగీకరించబడి యున్నావు. ఆగురుతు వచ్చు వరకు నీవు రాజమర్గములోనికి అనుమతించబడవు (యెషయా 35:8-10). నీవు బస్సులో ప్రయాణము చేయుటకు అనుమతించబడవు. నీవు గురుతును చూపెట్టువరకు, నీవు లోనికి వెళ్ళుటకు అనుమతించబడవు. మరియు ఆగురుతు నీవెలయైయున్నదని, వెలనీకు అన్వయించబడినదని, నీవు గురుతును కలిగియున్నావని, రక్తము నీకు అన్వయించబడినదని మరియు నీవు గురుతును కలిగియున్నావని, రక్తము నీకు అన్వయించబడినదని మరియు నీవు అంగీకరించబడియున్నావని అది చూపుచున్నది. ఇప్పుడు అది అర్థమైనదా? ఓ, మై.ఓ.

ఇప్పుడు, ఒక నిర్ణీతమైన ఋజువు అక్కడ లేదు. చూశారా? బ్రదర్ బెన్ం, (మీ మనసులో నేను దానిని గ్రహించుచున్నారు, చూడండి?) నేను ఎలా దానిని ఎరిగియున్నాను?" చూడండి, ఇదివరకు మీరు ఏమైయున్నారు, మరియు ఇప్పుడు మీరు ఏమైయున్నారు? ఆరీతిగా మీరు ఎరుగగలరు? చూశారా? ఈ గురుతు నీకు అన్వయించబడక మునుపు నీవు ఏమైయుంటివి? అది అన్వయించబడిన తరువాత ఇప్పుడు ఏమైయున్నావు? ఇదివరకు నీకోర్కెలు ఎలా ఉన్నాయి, మరియు ఇప్పుడు నీ కోర్కెలు ఎలా వున్నాయి? గురుతు అన్వయించబడినదో లేదో అప్పుడే నీవు తెలుసుకొంటావు. ఈ ఇతర సంగతులన్ని వాటంతట అవే దానితో వెళతాయి.

ఇప్పుడు దానిగూర్చి మాట్లాడుతూ, "భాషలు ఒక ఋజువైయున్నదని" చెపితే, ఇప్పుడు ఉదాహరణకు నేను ఒక జత బూట్లు కొన్నాను, ఇప్పుడు నాలుక (అనగా బూట్లు వేసుకొనుటకు ఉపయోగించే చిన్న ప్లాస్టిక్ సాధనము) నాలుక, బూటు కాదు. అది కేవలము బూట్లుతోపాటు వస్తుంది. చూశారా? ఇప్పుడు, గురుతు కూడా అదేయైయున్నది. గురుతు క్రీస్తే యున్నాడు. కాని భాషలలతో మాట్లాడుట, దయయములను వెళ్ళగొట్టుట, సువార్తను బోధించుట, మరియు అలాంటి కార్యములను చేయుట, అవి ఏమైనప్పటికీ, అక్కడ ఋజువు ఉన్నదని కనబడుతున్నది. నిజము: కాని అది అంతా అదేకాదు. చూశారా? అది దాని యొక్క వరమైయున్నది.

నేను మీకు దానిని చెప్పినట్లైతే... మీరంటారు. "బ్రదర్ బ్రైన్ హాం, మీరు నాకు కావాలి", నేను మీకు ఒక బహుమానమును ఇస్తాను, అది నేను కాదు, అది నా బహుమానమై యున్నది. అలాగే భాషలు పరిశుద్ధాత్మ యొక్క వరమైయున్నది. కాని పరిశుద్ధాత్మకాదు, పరిశుద్ధాత్మ యొక్క ఒక వరము.

దయ్యము వాటిలో దేనికైననూ అనుకరణ చేయగలదు. కాని వారు పరిశుద్ధాత్మగా

ఉండలేదు, చూశారా? ఈ వరములన్నియు వాడు అనుకరణ చేయగలడు. కాని వాడు పరిశుద్ధాత్మగా ఉండలేదు. పరిశుద్ధాత్మ గురుతైయున్నది. అక్కడ రక్తము అన్వయించబడినదని, కారణము అది విమోచనా గ్రంథము యొక్క ప్రారంభము నుండి అది రక్తమును వెంబడించును.

ప్రశ్న : ఒక వ్యక్తి నిజముగా పరిశుద్ధాత్మతో నింపబడి యున్నాడనుటకు ఋజువేమిటి?

యోహాను 14:26, "పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, రాబోవు సంగతులను ఆయన మీకు చూపును," చూశారా? ఆయన దానిని పరిపూర్ణము చేయును. మానవ కల్పితములు దానిని చేయలేవు, ఆయన వాక్యమై యున్నాడు. పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, ఆయన నీలో తన్నుతాను లేఖనములో గుర్తింపచేసికొనును. మరియు పరిశుద్ధాత్మ నీలో ఉన్నదనుటకు అది నిజమైన గురుతై యున్నది. కారణము అది వాక్యమైయున్నది.

***References:***

1. బద్ధలైన తోట్లు, పేరా. 66–68.
2. ప్రశ్న–జవాబులు. (64–0823. జు). సి.ఐ.డి. 1001 ప్రశ్న. నెం. 281. పేజి. 100, పే. 48–53,57, పేజి. 1040. ప్రశ్న నెం. 318.
3. భవిష్యత్ గృహము, పేరా. 268–270. పేరా. 195–197, 160–266.
4. ఆలోచనాపరుని ఒక వడపోత సాధనము. పేరా. 67–70, 104–109, 114–115, 112, 126, 133, 138–139.
5. పెర్గము సంఘ కాలము. సంఘకాల గ్రంథము. పేజి. 169.
6. అపుడు యేసు వచ్చి పిలిచెను (64–0213), పేరా 22–25.
7. నేనెలా జయించగలను. పేరా. 68–73.
8. దేవుడెన్నడైనా ఆయన మనసు మార్చు కొనెనా?
9. ఆది సూర్యోదయము. పేజి. 28, 29, 31.
10. నిరాశ, పేరా. 17–20.